సి. నిరుద్యోగ కుమారుల విషయంలో,25సంవత్సరాలలోపు వయస్సు ఉన్నవారు,ఉపాధి/ఉద్యోగంపొందడంలోవైఖల్యం వల్ల విఫలం అయ్యే అంగ వికలాంగులు, భార్య భర్త ఇరువురు ఉద్యోగాలు లేదా సర్వీసు పెన్షన్‌దారులు వారి పిల్లల నమోదు విషయంలో డుప్లికేషన్ ఉండరాదు. ఇతర ప్రభుత్వ భీమా పధకాలుఅయిన సి.జి.హెచ్ వంటి వాటిలో ప్రయోజనం పొందేవారు, ఈ పథకంలో అనర్హులు

**5.వర్క్‌చార్జెడ్ ఉద్యోగులు, నామినల్ మస్టర్ రోల్ పనివారు ,అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు అర్హులా?**

లేదు వారు ఈ పథకం క్రింద ప్రయోజనం పొందడానికి అర్హులుకారు. క్రమబద్దీకరించిన రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, స్థానిక సంస్థల్లో ప్రొవిన్షలైజెడ్ ఉద్యోగులు, సర్వీసు పెన్షనరులు అందరు ఆధారపడిన కుటుంబ సభ్యుల్ని మినహాయించిచ కుటుంబ పెన్షనర్లు మాత్రమే ఈ పథకంలో అర్హులు

**6.అవివాహితులైన, నిరుద్యోగులైన కుమార్తెలు ఈ పథకంలో అర్హులా?**

అవును నిరుద్యోగులైన కుమార్తెలు, వైదవ్యం పొందిన,భర్తచే త్యజించిన కుమార్తెలు ఈ ఫథకంలో అర్హులు వివాహం అయితే ఆమె అర్హురాలు కారు.

**7. జిల్లా గ్రంథాలయ సంస్థలు వంటి సంస్థల ఉద్యోగలు, సొసైటీ ఉద్యోగులు ఈ పథకంలో ప్రయోజనం పొందడానికి అర్హులు కారా ?**

ఆగస్టు 14, 2012 నాటికి క్రమ బద్దీకరించిన రాష్ర ప్రభుత్వ ఉద్యోగులు మాత్రమే అర్హులు. అయితే, సొసైటీలు, కార్పోరేషన్లు, యూనివర్సిటీలు, ఎయిడెడ్ టీచర్లు మొదలైన ఉద్యోగుల అర్హత విషయంలో ప్రభుత్వ ఉత్తర్వులు వెలువడాల్సి ఉంది.

**8.న్యాయాధిపతులు, న్యాయవాదులు, స్టాండింగ్ కౌన్సిల్ అర్హులా ?**

లేరు వారు అర్హులు కారు న్యా వ్యవస్థని మినహాయించడం జరిగినది. ప్రభుత్వ ప్లీడరు వంటి టెన్యూర్ ఉద్యోగలు మినహాయించబడ్డారు.

**9.ఉద్యోగి తల్లిదండ్రులకు ఆరోగ్య శ్రీ కార్డు ఉంటే వారు ఈ పథకంలో అర్హులేనా ?**

ఆరోగ్య శ్రీ కార్డు (తెలుపు రేషన్ కార్డు) దారిద్య రేఖకు దిగువు ఉన్న కుటుంబాలకు మాత్రమే జారీ చేయబడుతుంది. ఉద్యోగి తల్లిదండ్రులు పోషణకు ఆధారపడి ఉంటే . వారి తెలుపు రేషన్ కార్డు రద్దు చేయబడుతుంది పేదల ప్రయోజనాన్ని వినియోగించుకున్నందుకు ఆ ఉద్యోగి పై క్రమ శిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుంది ఉద్యోగి తల్లిదండ్రులు స్వతంత్ర్యంగా ఉన్నట్లయితే వారు ఆరోగ్యశ్రీ కార్డు కలిగిఉంటే ఈపథకంలో చేరేందుకు అర్హులు కారు.

**10. ఎన్‌రోల్‌మెంట్ సమయానికి ఒక ఉద్యోగి రిటైర్ అయితే ఆ ఉద్యోగి ఏ విభాగానికి చెందుతారు ?**

ఎన్‌రోల్‌మెంట్ సమయంలో ఉద్యోగిస్థాయి ఏమిటనేది సూచిక. ఉద్యోగి రిటైర్ అయితే పెన్షన్‌దారు అవుతారు పెన్షన్ మంజూరు అయిందా లేదా అనేది అప్రస్తుతం.

**11. పురుష ఉద్యోగి విషయంలో అతని అత్తమామలు (భార్య తల్లిదండ్రులు) అర్హులేనా ?**

అవును, ఉద్యోగి తల్లిదండ్రులు, భార్య తల్లిదండ్రులు ఆధారపడిన వారయితే అర్హులే

**12. దత్తత పిల్లలు, ఉద్యోగి దత్తత తీసుకున్న తల్లిదండ్రులు ఈ ఫథకం క్రింద ప్రయోజనం పొందుతారా?**

అవును ఉద్యోగిని దత్తత తీసుకున్న తల్లిదండ్రులు, కన్న తల్లిదండ్రులలో ఎవరో ఒక తల్లిదండ్రులు మాత్రమే అర్హులు. దత్తత పిల్లలు కూడా ఈ పథకం ప్రయోజనాలు పొందడానికి అర్హులే వారి దత్తత చట్టబద్దమయినదిఅయితే

**. 13. 25 సంవత్సరాలు పై బడిన నిరుద్యోగి అయిన కుమారుడు ఉద్యోగి పై ఆధారపడి ఉంటే, అతను అర్హుడా?**

లేదు, 25 ఏళ్ల వయసున్న కుమారుడు అనర్హుడవుతాడు అతని దగ్గరున్న ఆరోగ్య కార్డు దానంతట అదే పనిచేయడం ఆగిపోతుంది.

**14. భార్యా భర్తలు ప్రభుత్వ సర్వీసు ఉండి ఒకరు ఇ.ఎస్.ఐ లేదా ప్రైవేట్ వైద్య భీమా కలిగి ఉంటే వారు అర్హులవుతారా ?**

ప్రైవేట్ వైద్య భీమా పధకంలో ఉన్న భార్య గాని,భర్తగాని ఈ పధకంలో చేరేందుకు అర్హులే కానిఇ.ఎస్.ఐ పధకం క్రింద ప్రయోజనం పొందుతుంటే ఈ పథకంలో చేరేందుకు అనర్హులు.

**15. ఆరోగ్య భద్రత పథకం క్రింద పోలీసు శాఖ పోలీసులకు కొన్ని ప్రయోజనాలు మాత్రమే కల్పిస్తుంది పోలీసు ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు అర్హులేనా ?**

లేదు.14.08.2012 నాటికి ఆరోగ్య భద్రత పథకంలో ప్రయోజనం పొందుతున్న పోలీసు ఉద్యోగులు వారి తల్లి దండ్రులు ప్రయోజనం పొందకపోయినప్పటికీ ఈ పథకంలో అర్హులు కారు.

**16. నిరుద్యోగ కుమార్తె అవివాహిత అయితే ఈ పథకంలో అర్హులేనా?**

అవును , నిరుద్యోగ కుమార్తెలు అవివాహితలు, వైదవ్యం పొందినవారు, విడాకులు పొందినవారు భర్తచే వదిలివేయబడిన వారు అర్హులే. వివాహితులు అయితే మాత్రం అర్హులు కారు.